# శాంతి



**-డి. శోభారాణి**

"శాంతి! శాంతి!"

"ఆఁ వస్తున్నా." తలుపు తెరిచింది శాంతి.

"ఈవేళ ఆఫీసుకు రాలేదేం?" అంటూనే లోపలికి వచ్చాడు రవి.

మాట్లాడబోయిన శాంతి కళ్ళు తిరిగి నట్లయి కింద కూలబడి భళ్ళున వాంతి చేసుకున్నది. రవి కంగారుగా మంచినీళ్ళు తీసుకువచ్చి శాంతి ముఖం కడిగి, "అనారోగ్యంగా ఉంటే నాకు కబురు చేయద్దా? పద, హాస్పిటల్‌కి వెళదాం" అంటూ కారులో కూర్చోబెట్టాడు.

"అలా అని కబురు చేస్తే మీ రివాళ ఆఫీసులో ఉండేవారేనా?" అంటూ అల్లరిగా నవ్వింది.

"నీ కంతా తమాషాగా ఉంది, శాంతీ!" వేగంగా డ్రైవ్ చేస్తున్నాడు రవి.

"లేదు. నా గురించి మీ రలా ఆదుర్దా పడుతూంటే నా కెంత హాయిగా ఉందో తెలుసా? ఇలా చచ్చిపోయినా అంతకంటె అదృష్టం వేరేమీ లేదు."

"ఏం మాట లవి?" గద దంగా అంటూనే సున్నితంగా శాంతి నోరు మూశాడు.

కారు జ్యోతీ నర్సింగ్‌హోమ్ ముందు ఆగింది.

"శాంతీ! డాక్టర్ వాసు నాకు మంచి ఫ్రెండ్. సిగ్గు పడక నీ అనారోగ్యమేమిటో విపులంగా చెప్పు" అంటూ శాంతి చేయి వదలకుండా ప్రైవేటు రూమ్‌లో ప్రవేశించాడు. ఇంతలో కళ్ళు తిరుగు తున్నాయంటూ శాంతి రవి భుజంమీద తల ఆన్చింది రవి "వాసూ!" అని ఆదుర్దాగా పిలిచాడు. అంతవ్మైన జుట్టు ఫాన్‌గాలికి ఎగిరిపోతూంటే హాయిగా మెడికల్ జర్నల్ తిరగవేస్తూ తలనిత్తిన వాసు కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

"రవీ! ఈ అమ్మాయి ఎవరు?"

"ఈ అమ్మాయి శాంతి. ఒంట్లో ఏం బాగుండలేదు. కాస్త ఈమెని చూడు, వాసూ."

"శాంతి అంటే మీ ఆఫీసులో టైపిస్ట్ కదూ?"

"అంతేకాదు, నా కాబోయే జీవిత భాగస్వామినికూడా!"

"ఐ సీ! నీవు అవతలికి వెళ్ళు, రవీ."

రవి రూమ్ వెలుపలికి వెళ్ళిపోయాడు. కొంతసేపటికి స్ప్రింగ్‌డోర్ తెరుచుకుని వస్తున్న డాక్టర్ వాసుని చూసి, "ఏం వాసూ, నా శాంతి కేమైంది? త్వరగా చెప్పు" అంటూ ఆదుర్దాపడ్డాడు.

"రవీ! నీవు చాలా సంస్కారివనీ, నిగ్రహం కలవాడివనీ అనుకున్నాను. కాని నా అంచనాలు తప్పని ఈనాడు తెలుస్తూంది."

"నీ మాటలు నా కర్థం కావటం లేదు, వాసూ."

"ఇప్పుడామె ప్రెగ్నెంట్" అంటూ చరచరా వార్డులోనికి వెళుతున్న వాసును చూస్తూ నిశ్చేష్టుడయ్యాడు రవి. విసురుగా లోపలికి వచ్చి, "ఇంక రావచ్చు" అన్నాడు. అతని స్వరంలోని కఠినత్వానికి ఆశ్చర్యపడుతూ అతని వెనకే వచ్చి కారెక్కింది శాంతి.

"రవీ! ఏమిటీ మౌనం? నా కేమైంది?"

"హుఁ. తెలియకే అడుగుతున్నావా?"

"నా కేం తెలియదు. ఏమిటో చెప్పు, రవీ."

మౌనంగా డ్రైవ్ చేస్తున్న రవి భుజాన్ని కుదిపివేస్తూ, "మాటాడవేం, రవీ?" అన్నది. "ఆ అవసరం నాకులే" దంటూ ఆమె ఇంటిముందు కారాపి, "ఇంకెప్పుడూ నాకు ముఖం చూపించే ప్రయత్నం చెయ్యకు" అన్నాడు. ఉలిక్కిపడింది శాంతి. ఆమె కనులముందే కారు దూసుకువెళ్ళింది. పేలవంగా నవ్వుకుంది శాంతి.

* * *

"విశ్వనాథంగారూ! ఇదేమిటండీ?" సస్పెన్షన్ ఆర్డర్స్ చూసి నివ్వెరపోతూ అడిగింది శాంతి.

"ఏమోనమ్మా, నా కేం తెలియదు!"

వణుకుతున్న గుండెలతో ఆఫీసర్ రూమ్‌లో అడుగు పెట్టింది. రవి చేతిలో సిగరెట్ పొగలు కక్కుతూంది. కళ్ళు ఎటో చూస్తున్నాయి. శాంతి ఒక అడుగు వేసింది. రవి కళ్ళు ఇటు తిరిగాయి. ఇంకొక అడుగు వేస్తూంటే కళ్ళు తీక్షంగా మారాయి. ఏహ్యంగా చూస్తూ, "ఎందుకు వచ్చావ్?" అని ప్రశ్నించాడు. "నా శాంతీ!" అని లాలనగా పిలిచే రవికి, గొంగళీపురుగును చూస్తున్నట్లు ఏహ్యంగా చూసే రవికి తేడా చూస్తూ తడబడింది శాంతి.


"నే నేం పాపం చేశానని నా కీ శిక్ష?"

"ఛీ, మాట్లాడకు! ఏం పాపం చేశావా? నీ నయగారాలు కట్టిపెట్టు. నీ లాంటి వంచకురాలు నా ఆఫీస్‌లో ఉండకూడదు. మళ్ళీ నీ ముఖం నాకు చూపించకు." మండిపడ్డాడు రవి.

"అదికాదు. . ."

"నీ వేమీ చెప్పక్కర్లేదు. ఇది


## వాయిదాలమీద ట్రాన్సిసర్



4 బాండ్స్, అతి ప్రసంచ, బాండ్‌స్ప్రెడ్ 'నేషనల్' ట్రాన్సిస్టర్ ... నెలసరి రు. 5/- చెల్లుబడి మీద లభిస్తున్నది ప్రతి పల్లెకు బస్తీకి పంపవగుము వ్రాయండి.

**VIJAY SALES (WAP)**
**Arjun Nagar, Yusaf Sarai,**
**New Delhi.**



## వేంకటరమణా సాహిత్య పదావళి - నెం. 13.

**రు. 3800 గెలవండి!** (సుప్రీంకోర్టు తీర్పుననుసరించి, నిర్వహింపబడుసాహిత్యపోటీ) ఆల్ కరెక్టు రు. 1200, ఒకతప్పుకు రు. 600, రెండవ తప్పుకు 400 ప్రత్యేక కూపనుకు ఇంకు 1100, లఘు ఉచితం. రు 500 (ఎంట్రీలు గీటి కూడా పంపవచ్చును)

గమనిక:- ఆధారముల సహాయంతో మీకు కావలసిన కొనే పదం కొట్టివేయండి. కొట్టివేయకుండా మిగిలిన పదమే సరియైనది. కూపను ఒకదానికి ఒక రూపాయి మాత్రమే.

| | 1 | రు| | 2 | రు| | 3 | రు| |
|---|---|---|---|---|---|---|
| 1 | చిన్న | పెద్ద | చిన్న | పెద్ద | చిన్న | పెద్ద |
| 2 | పెళ్ళి | ప్రేమ | పెళ్ళి | ప్రేమ | పెళ్ళి | ప్రేమ |
| 3 | పంతానికి | త్యాగానికి | పంతానికి | త్యాగానికి | పంతానికి | త్యాగానికి |
| 4 | మూర్ఖత్వం | స్వార్థం | మూర్ఖత్వం | స్వార్థం | మూర్ఖత్వం | స్వార్థం |
| 5 | శాపం | పాపం | శాపం | పాపం | శాపం | పాపం |
| 6 | కళ | నటన | కళ | నటన | కళ | నటన |
| 7 | పెళ్ళి | ప్రేమ | పెళ్ళి | ప్రేమ | పెళ్ళి | ప్రేమ |
| 8 | నిషా | నిద్ర | నిషా | నిద్ర | నిషా | నిద్ర |

ప్రత్యేక కూపను — ఆల్ కరెక్టుకు రు. 1100

| | | |
|---|---|---|
| 1 | చిన్న | పెద్ద |
| 2 | పెళ్ళి | ప్రేమ |
| 3 | పంతానికి | త్యాగానికి |
| 4 | మూర్ఖత్వం | స్వార్థం |
| 5 | శాపం | పాపం |

లఘు ఉచితం రు. 500

VRSP-13

మీ నిబంధనలకు బద్ధుడనై పోటీలో పాల్గొనుచున్నాను

పేరు........................ అడ్రసు ........................

**మార్చబడిన ముగింపు తేది**
**20 - 4 - 70**

**ఆధారములు:** 1. శరీరం ఓ చిన్న/పెద్ద ప్రపంచం. 2. ముందు చదువు — తరువాత పెళ్ళి / ప్రేమ. 3. పంతానికి / త్యాగానికి మారుపేరు స్త్రీ. 4. మూర్ఖత్వం/స్వార్థం ఉన్నంతవరకు కర్మాగవులుతుంది. 5. శాపం/ పాపం నిప్పులాంటిది. 6. కళ/నటన ఒక తపస్సు లాంటిది. 7. పెళ్ళి/ప్రేమ ఎప్పుడూ పవిత్రంగానే ఉంటుంది. 8. నిషా/నిద్ర లో ఓ తమాషా అయిన శక్తి ఉంది.

అడ్రసు : మేనేజరు,
**వేంకటరమణ సాహిత్య పదావళి,**
**వరంగల్ - 2. (A.P.)**

**నిబంధనలు:** 1 ప్రవేశరుసుము M O. ద్వారాగాని, క్రాసుచేయని IPO ద్వారాగాని, నగదు రూపమునగాని పంపించవలెను. కూపనుతో M.O. రశీదు జతపర్చవలెను. 2. విజేతలు పేటికకు 15 పైసల పోస్టేజి పంపించవలెను. 3 ఒకరు ఎన్ని కూపనులనైనను పంపించవచ్చు. ఆల్ కరెక్టు నుండి రెండు తప్పుల వరకు గల ప్రతి కూపనుకు బహుమతి లభించును. మీ కూపనులు ముగింపుతేదీన కూడా ఎక్స్‌ప్రెస్ పోస్టుద్వారా పంపవచ్చును. (కూపనులు తెల్ల కాగితముపై వ్రాసి పంపవచ్చును.) ప్రతి 8 కూపనుల రుసుంతో పాల్గొన్న వారికి 5 లక్షల విలువచేసే ఒక ఆంధ్రప్రదేశ్ రాఫిల్ టికెట్ ఉచితంగా పంపబడును.

**పదావళి-12 సొల్యూషన్:** యముడు, బ్రతుకు, ప్రేమసంఘం, మనస్సు, కుల, మాన, జాతి, విప్లవమే, ప్రియురాల్ని, డాక్టరు
(ఆల్‌కరెక్టు ఇద్దరు మాత్రమే గెలుచుకున్నారు.)

ఆఫీస్. నన్నల్లరి పెట్టకు. నీవు ఈ గదిలోనుండి వెళ్లకపోతే నేనే వెళ్లవలసి వస్తుంది." లేచి నిలబడ్డాడు.

"క్షమించండి!" చేతులతో ముఖం కప్పుకొని బయటికి నడిచింది శాంతి. ప్రియాతిప్రియమైన శాంతి కనులలో నీరు చూచి చలించిన రవి సిగరెట్ వెలిగించాడు నిట్టూర్పు ఆపుకుంటూ.

* * *

విపరీతమైన తలనొప్పితో ఇంటికి వచ్చిన రవి మంచంమీద వాలిపోయాడు.

'అబ్బ, తల పగిలిపోతూంది. ఎవరైనా అమృతాంజనం రాస్తే ఎంత బాగుంటుంది! ఇప్పుడు శాంతి కనక నా పక్కన ఉంటే. . . ఛీ...ఆ పరమపాతకురాలిని తలుచుకోవటమేమిటి? వంచకి! ఏమీ తెలియనట్లు ఒయ్యారాలు పోతూంది. నన్ను ప్రేమిస్తున్నట్లు ఎలా నటించింది! ఛండాలురాలు! నా జీవితంలో నిప్పులు పోసింది. శీలం లేని ఆడది. మళ్లీ జన్మలో ఆడదాన్ని నమ్మకూడదు. ఆ జాతే అంత.' బాధగా కణతలు నొక్కుకున్నాడు రవి.

కిటికీనుండి చల్లని గాలి వీస్తూంది. పిల్లతెమ్మెరలతో ఏవో మధుర సంఘటనలు కొట్టుకువస్తున్నాయి.

ఒక రోజు రవి శాంతి ఇంటికి వస్తూ వీథిలోనుండే "శాంతీ!" అని ఉత్సాహంగా అరిచాడు.

"ఏమి"టంటూ వచ్చింది.

"ఏమిటా రాచకార్యం ఇంట్లో?"

"ఏం లేదు కానీ, ఎందు కలా గావుకేక పెట్టారు?"

"ఆ అమ్మాయిని చూడు, శాంతీ! ఎంత అందంగా ఉందో! అదిగో, ఆ గులాబీరంగు చీర కట్టుకున్న అమ్మాయి. అచ్చు వైజయంతిమాలలాగ ఉంది కదూ?"

శాంతి మాట్లాడలేదు.

"అబ్బ! ఆ కాటుక పెట్టుకున్న విశాల నయనాలు వద్దన్నా కవ్విస్తున్నాయి. సంపెంగపూవువంటి ఆమె నాసిక అందాలు చిందిస్తూంది కదూ! ఆమె ఎర్రని పెదవులు రమ్మని పిలుస్తున్నాయి. వెళ్లనా, శాంతీ!" రవి కళ్లలో కొంటెతనం చిందులాడుతూంది.

శాంతి నల్లని కళ్లలో ఎరుపుదనం గూడుకట్టుకుంది. క్రమంగా అసూయ తొంగిచూచింది. అదే రవికి కావలిసినది. శాంతికి దగ్గిరగా వచ్చిగడ్డంపైకెత్తుతూ, "ఎందు కంత కోపం, శాంతీ! నే నేమన్నానూ?" అని అమాయికంగా చూచాడు.

"నా కెందుకు కోపం! నాతో మాట్లాడుతుంటే బ్రైన్ వేస్టవుతుంది. మీ వైజయంతిమాల దగ్గిరికే వెళ్లండి. చాలా అందంగా ఉంది కదూ!" విసురుగా రవి చెయ్యి తోసివేసింది.

"వెళుదునుకానీ ఆమె కోపిష్ఠి అయితే నా పళ్లు రాలతాయేమో అని భయంగా ఉంది!"

కోపంగా చూచింది శాంతి.

తెరలు తెరలుగా వచ్చే నవ్వును ఆపుకుంటూ, "శాంతీ! నువ్వలా కోపం తెచ్చుకుంటుంటే నా హృదయంలో పూలవర్షం కురుస్తున్నట్లుంది" అన్నాడు రవి.

"నన్నేం మభ్యపెట్టక్కర్లేదు!"

"నిజంగా కోపం వచ్చిందా, శాంతీ?" అమాయికంగా అడిగాడు రవి.

అల్లరిగా నవ్వుతూ తన చూపుల్ని రవి చూపులతో కలిపింది.

"నిన్ను మొదటిసారి చూసినప్పుడే నీ రూపం నాలో చెరగని ముద్ర వేసింది. నా ఆరాధనాపీఠంపై నిన్ను ప్రతిష్ఠించుకున్నాను, తెలుసా?"

"ఏమండోయ్! నన్నేం ఆరాధిస్తారు కానీ అదిగో మీ వైజయంతిమాల! ఆవిడను ఆరాధించండి."

"అమ్మా, మహాతల్లీ, నీతో ఇంకెప్పుడూ అలా అనను కానీ. . ."

ప్రపంచాన్ని జయించినట్లు నవ్వింది శాంతి.

రవి ఆమెను తనవైపు తిప్పుకొని, "ఇప్పుడు నీ మనసేమంటూంది, శాంతీ?" అన్నాడు.

"ఏమో!" తల తిప్పుకొంది.

"నీ వలా తల తిప్పితే నీ చెక్కిలిలో నా రూపం ప్రతిఫలిస్తూంది, తెలుసా!"

"అలాగా!" రవి కళ్లలోకి చిలిపిగా చూసింది శాంతి.

"నీవు చెప్పకపోయినా నీ కళ్లు నీ మనసును నాకు విప్పి చెబుతున్నాయి, శాంతీ!"

"మరి నన్నెందుకుఅడుగుతున్నారు?"

"నీ నోటితో విందామని."

"రవీ! మీ నీడలో నా జీవితాన్ని పంచరంగుల కలలా హాయిగా గడిపివేద్దామనిపిస్తూంది."

"నీ కోరిక నెరవేరడం కష్టం." రవి పెదిమలు బిగబట్టాడు.

శాంతికళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి.

"అరే, పిచ్చిపిల్లా! ఇంతమాత్రానికే కన్నీరా? నేను ఊరికినే అన్నాను. నేను ఎప్పటికీ నీ వాడినే, శాంతీ!" అంటూ ఆమెను దగ్గిరికి తీసుకున్నాడు.

తలుపు చప్పుడైంది. మధురభావం కరిగిపోయింది. అశాంతిగా లేస్తూ సిగరెట్ కసిగా కింద పడేశాడు. వెళ్లి తలుపు తీశాడు. డాక్టర్ వాసు.

"రా, వాసూ" అన్నాడు రవి కణతలు నొక్కుకుంటూ.

"తలనొప్పిగా ఉందా, రవీ?"

"ఏదో కొంచెం. రా, కూర్చో." సోఫా చూపించాడు రవి.

---

**ప్రేమ ఉన్నచోట ద్వేషం ఉంటుంది. తాను ప్రేమించిన వ్యక్తి మరొక స్త్రీని ప్రాణాధికంగా ప్రేమించడాన్ని ఏ స్త్రీ సహించలేదు. ఆ వ్యక్తి సాహచర్యం మరొక స్త్రీకి దక్కుతుందనే ఆలోచన రంపపు కోత అవుతుంది. మానవత్వానికి, స్వార్థానికి జరిగే సంఘర్షణలో సాధారణంగా మానవత్వమే వీగిపోతూ ఉంటుంది.**

---

"ఇవాళ టీకి వస్తానన్నావట కదా? రాలేదేం?"

"మనసు బాగా లేదు."

"శాంతి విషయంలోనా?"

"ఊఁ!"

"ఏమి టంత ఆలోచన? హాయిగా వివాహం చేసుకో."

"హుఁ, పగలాడి. దానితోనా వివాహం! అది ఈ జన్మలో జరగదు! దేవతలా ఆరాధించాను. ఇంత మోసం చేస్తుందనుకోలేదు. నా జీవితం నాశనమైపోయింది, వాసూ!"

"ఎందు కలా బాధ పడతావు, రవీ! శాంతిని మరిచిపో. నీకు వచ్చిన మరో యువతిని పెళ్లాడి జీవితాన్ని సుఖప్రదం చేసుకో. దీపం కొనఊపిరితో వెలుగుతూందని దాన్ని ఆర్పివేయటం హర్షదాయకం కాదు."

"పెళ్లి! అది నా జీవితంలో ఏ నాడో ముగిసిపోయిన ఘట్టం. ఏనాడైతే శాంతికి నా హృదయంలో స్థానం ఇచ్చానో ఆ నాడే మా పెళ్లి జరిగిపోయింది. శాంతిని ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన నేరానికి జీవితాంతం కుమిలి కుమిలి ఏడవవలిసిందే. శాంతిని మరిచిపోయి మరో పెళ్లి చేసుకోవటం అసంభవం. ఏ పురుషుడైనా జీవితంలో ఒకే ఒక్క స్త్రీని ప్రేమించగలుగుతాడు, వాసూ!" రవి బాధగా కనులు మూసుకున్నాడు.

"కాదు, రవీ! ఆ వంచకి కోసం. . ."

"ప్లీజ్! ఆ టాపిక్ వదిలెయ్యి వాసూ!"

వాసు సరదాగా కబుర్లు చెబుతున్నా, రవి మనస్సు లగ్నం కావటం లేదు.

"రవీ!"

"ఊఁ!"

"నే నిక వెళతాను. ఈ టాబ్లెట్ వేసుకో. తలనొప్పి తగ్గుతుంది."

* * *

చల్లటి సాయంకాలం. పూలవాసనలను కలుపుకొని గాలి మందంగా వీస్తూంది. పక్షుల కిలకిలారావాలతో ప్రకృతి సందడిగా ఉంది. లాన్‌లో వాసు, వాసు తలిదండ్రులు శారద, వేణుగోపాలరావు కూర్చొని మాట్లాడుకుంటున్నారు.

"నెల అయింది రవి మన ఇంటికి వచ్చి. ఎందుకని రావటంలేదో! పాపం, ఒంటరివాడు. నేను వాళ్లింటికి రేపు వెళ్లివస్తానండీ."

"సరే, శారదా! ఈమధ్య రవి చాలా మారిపోయాడు. పూర్వపు ఉత్సాహమే లేదు. మందకొడిగా ఉంటున్నాడు. నిరాశగా, నిస్పృహగా కూర్చుంటాడు. 'ఏమిటి, రవీ?' అంటే చెప్పడు. 'నాతో చెప్పకూడని విషయాలా' అంటే మాట్లాడడు. నిర్లిప్తంగా చూస్తాడు. ఆఫీసరు పోస్టు రిజైను చేశాడు. ఇల్లూ, ఆస్తీ అమ్మకానికి పెట్టాడు. అలా దేశాలమీదికి వెళతాడట. ఏమిటో పిచ్చివాడులాగా మారిపోయాడు!" విషాదంగా అన్నాడు వేణుగోపాల్.

శారద బాధగా నిట్టూర్చింది. వాసవి లేచి నిలబడింది.

"ఏమిటి, వాసూ!" అంది శారద.

"ఏం లేదమ్మా. ఏదో కేస్ స్టడీ చెయ్యాలి." చిన్నగా అడుగులు వేస్తూంది వాసవి.

"అయితే మన అమ్మాయిని ఇచ్చే ఆశ లేదన్న మాట?"

"లేదు. అతను అసలు పెళ్లి చేసుకోడట. ఎవరినైనా ప్రేమించాడేమో!"

"ప్చ్. ప్రాప్తం లేదు. అమ్మాయేమో అతనిమీద ఆశలు పెట్టుకుంది."

చిన్నగా నిట్టూర్చింది శారద. వాసవి పేలవంగా నవ్వుకుంటూ ముందుకు నడిచింది.

* * *

"రవీ!"

"ఏమిటి, వాసూ, ఇలా వచ్చావు?"

"నిన్ను కడసారిగా చూసుకొని నీకు అంతిమ నమస్కారం చేయటానికి."

"వాసూ!" అరిచాడు రవి.

"ఎందు కలా ఆందోళన పడతావు!"

